**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.08-02-2021.**

## <u>దొంగతనానికి వచ్చి ఇంటి యజమానిపై దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి జైలు శిక్ష మరియు జరిమానా విధించిన న్యాయస్థానం</u>

విజయవాడ నగర పో లీస్ కమీషనరేట్‌లోని మాచవరం పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.471/2020 సెక్షన్ 394 ఐ.పి.సి. కేసులో** నిందితుడైన విజయవాడ మధురానగర్‌కు చెందిన బోద దుర్గాప్రసాద్ (21)పై నేరం రుజువైనందున ది.08.02.2021వ తేదీన 1వ ఏ.సి.ఎం.ఎం. మేజిస్ట్రేట్ శ్రీ ఎస్.కమలాకర్‌రెడ్డి గారు నిందితునికి 1 సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.500/-లు జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ది.07.06.2020వ తేదీన అర్ధరాత్రి సుమారు 1.15 గంటలకు మొగల్‌రాజపురం, బందులదొడ్డి సెంటర్‌లో నివాసం ఉంటున్న మట్టా రంగారావు అనే వ్యక్తి ఇంటికి దొంగతనం చేయడానికి ప్రయత్నం చేస్తుండగా ఫిర్యాది అయిన మట్టా రంగారావు నిందితుడిని పట్టుకునే ప్రయత్నం చేయగా అతని చేతిలో ఉన్న ఆయుధంతో ఫిర్యాదిని వంటిపై గాయపర్చడం జరిగింది. ఈ క్రమంలో జరిగిన సంఘటనపై మట్టా రంగారావు ఇచ్చిన ఫిర్యాదుపై మాచవరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా నిందితుడు బోద దుర్గాప్రసాద్‌ను అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున ఏ.పి.పి. శ్రీమతి బి.పద్మావతి లక్ష్మి గారు, సి.యమ్.ఎస్. శ్రీ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె.ఉమామహేశ్వరరావు గారు మరియు వారి సిబ్బంది పర్యవేక్షణలో 6 మంది సాక్షులను విచారించడం జరిగింది.

---xx---